# చదవాలి చదవాలి రన్నో

పల్లవి : చదవాలి చదవాలి రన్నో అన్నా
చదువుకుంటే గెలుపు మనదే రన్నా ..చదవాలి..

చరణం: విద్య లేనివాడు వింత పశువంటారు
విద్వాన్ సర్వత్ర పూజ్యతే అంటారు ..విద్య..
చక్కగా చదవాలి రన్నో అన్నా
చదువుతూనే మనం ఎదగాలి రన్నా ..చదవాలి..

చరణం: విద్య తోనే వచ్చు వినయం అంటారు
వినయమున్న వాడు విజేత అవుతాడు ..విద్య..
శ్రద్ధగా చదవాలి రన్నో అన్నా
శ్రద్ధ లేని చదువు సున్నా రన్నా ..చదవాలి..

చరణం: ఈడ పిల్ల గాదు ఆడ పిల్లంటారు
చదువెందుకు చట్టు బండలని అంటారు ..విద్య..
ఇల్లాలి చదువే రన్నో అన్నా
ఇల్లంతా వెలుగే రన్నో అన్నా ..చదవాలి..

చరణం: చదువు కుంటే మనకు విజ్ఞాన మొస్తుంది
కష్టపడి చదివితే ఉద్యోగ మొస్తుంది ..విద్య..
చదువంటే గెలుపే రన్నో అన్నా
చదువుతోనే సా ధిస్తా రన్నా ..చదవాలి..

రచన
వి.నాగమూర్తి


NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com